పెళ్లి చేసుకుందాం..

బంజారాహిల్స్, జనవరి 9: పెళ్లి చేసుకుందామంటూ పిలిచి.. యువతిపై దాడికి పాల్పడటంతో పాటు అసభ్యంగా ప్రవర్తించిన ప్రియుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మూసాపేట ప్రాంతానికి చెందిన యువతి(23) గతంలో కొన్ని టీవీ సీరియల్స్‌లో జూనియర్ ఆర్టిస్టుగా నటించింది. ఆమెకు యూసుఫ్‌గూడ సమీపంలో నివాసముంటున్న గణేశ్ (27)తో కొంతకాలంగా ప్రేమ కొనసాగుతున్నది. అయితే, వీరిద్దరి మధ్య గొడవలు రావడంతో కొన్ని నెలలుగా దూరంగా ఉంటున్నారు. దీంతో తనను మోసం చేసేందుకే గణేశ్ దూరం పెడుతున్నాడని భావించిన యువతి.. అతడికి ఫోన్‌చేసి నిలదీసింది. మరుసటి రోజు ఉదయం వస్తే చిలుకూరుకు వెళ్లి.. పెళ్లి చేసుకుందామంటూ గణేశ్ చెప్పాడు. దీంతో సోమవారం ఉదయం 5 గంటల సమయంలో గణపతి కాంప్లెక్స్ వద్దకు వచ్చిన యువతితో గణేశ్‌కు వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరగడంతో ఆమెపై దాడి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తించాడు. అతడితో పాటు ఉన్న స్నేహితులు కూడా ఆమెను దుర్భాషలాడారు. బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో గణేశ్‌తోపాటు అతడి స్నేహితులు వంశీ, శ్రీకాంత్, అక్షయ్, శ్రీనుపై కేసు నమోదు చేశారు. నిందితులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు.

వేడుకలు మిగిల్చిన వెతలు ట్యాంక్‌బండ్‌పై అర్ధరాత్రి దాటిన తరువాత పుట్టిన రోజు వేడుకలు శృతి మించుతున్నాయి. కేక్ కటింగ్ చేయడమే కాకుండా, దానిని రుద్దుకుని నానా హంగామా చేస్తున్నారు. అపరిశుభ్రంగా మారిన ఫుట్‌పాత్‌లను పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజూ ఇలా నీళ్లతో శుభ్రం చేస్తున్నారు.

మిడ్ డే మీల్స్ కాంట్రాక్టు పేరుతో

రూ.4 కోట్లు మోసం

జగిత్యాలకు చెందిన మోసగాడిని అరెస్టు చేసిన సీసీఎస్ పోలీసులు

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): మధ్యాహ్న భోజన పథకాని (మిడ్ డే మీల్స్)కి సంబంధించిన కాంట్రాక్టును ఇప్పిస్తానంటూ నమ్మించి.. ఫోర్జరీ జీవోలు తయారు చేసి.. రూ.4కోట్లు మోసం చేసిన వ్యక్తిని సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జగిత్యాలకు చెందిన ఓ సోషల్ మీడియా యాక్టివిస్టు అరవింద్ అలిశెట్టి మిడ్ డే మీల్స్ పథకానికి సంబంధించిన కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ ఓ వ్యాపారిని నమ్మించాడు. కాంట్రాక్ట్ ఇచ్చినట్టు ప్రభుత్వం నుంచి జీవో కూడా తెస్తానంటూ చెప్పాడు. పాత జీవో కాపీలను తీసి వాటిని ఫోర్జరీ చేశాడు. ఆ ఫోర్జరీ జీవో కాపీల్లో ధనుష్‌కు కాంట్రాక్టు ఇప్పిస్తున్నట్లు తయారు చేశాడు. అతడి మాటలు నమ్మిన ధనుష్ రూ. 4 కోట్లు ఇచ్చాడు. బాధితుడికి బెంగళూర్‌లో కూడా వ్యాపారాలు ఉన్నాయి. మిడ్ డే మీల్స్‌కు సంబంధించిన కాంట్రాక్టు జీవోలేవీ రాలేదన్న విషయం ఆ తర్వాత వ్యాపారికి తెలిసింది. ఈ నేపథ్యంలో బాధితుడు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విద్యాశాఖ అధికారుల వివరణ కోరారు. అది నకిలీ జీవో అని.. అలాంటి జీవోలు ప్రభుత్వం విడుదల చేయలేదంటూ విద్యాశాఖ అధికారులు తేల్చి చెప్పారు. దీంతో కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు మంగళవారం అరవింద్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తును నగర జాయింట్ సీపీ (క్రైమ్స్) రంగనాథ్ పర్యవేక్షణలో సీసీఎస్ బృందం చేపట్టింది.

కారణం చట్నీ కాదు..

వేధింపులు

బంజారాహిల్స్, జనవరి 9: బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో ఆత్మహత్యకు పాల్పడిన యువతి ఘటనలో భర్తతో పాటు అత్తామామల వేధింపులే కారణమని విచారణలో తేలడంతో నిందితులపై డౌరీడెత్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తగూడెం జిల్లాకు చెందిన బానోత్ చందన(27) వివాహం ఏడాదిన్నర కిందట ఖమ్మం జిల్లాకు చెందిన రమణతో జరిగింది. వీరిది ప్రేమ వివాహం. ఇదిలా ఉండగా.. చందన సోమవారం ఉదయం భర్తకు వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు తొలుత భర్తను విచారించారు. చట్నీ విషయంలో గొడవ జరిగిందని, అందువల్లే ఆత్మహత్య చేసుకున్నట్టు చెప్పాడు. చందన తల్లిదండ్రులు వచ్చిన తర్వాత అసలు విషయం బయటపడింది. రమణతోపాటు అతడి తల్లిదండ్రులు కూడా డబ్బుల కోసం చందనను వేధించారని, పలుమార్లు పెద్ద మనుషుల మధ్య పంచాయితీ కూడా పెట్టామని, అయినా రమణ.. అతడి కుటుంబ సభ్యుల్లో మార్పు రాలేదని ఫిర్యాదు చేశారు. భర్తతో పాటు అత్తామామలు పెట్టిన వేధింపులకు సంబంధించిన ఆధారాలు సైతం మృతురాలి తండ్రి పోలీసులకు సమర్పించారు. ఆత్మహత్యకు కారణమైన భర్త రమణ, అత్తామామలు కోటేశ్వర్‌రావు, కోటేశ్వరమ్మపై ఐపీసీ 304(బి) సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

విలువలు చాటేలా.. రాధిక రచనలు

ముషీరాబాద్, జనవరి 9: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో రచయిత రాధిక మంగిపూడి రచనలపై సమీక్షా ప్రసంగాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పద్మశ్రీ, ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా పాల్గొని రచయిత్రి రాధికను ఘనంగా సత్కరించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ రాధిక మంగిపూడి రచనలు అనుభూతి, ఆత్మీయత, మానవీయ విలువలు చాటేలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జుర్రు చెన్నయ్య, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా మేనేజింగ్ ట్రస్టీ వంశీ రామరాజు, ఆచార్య టీ గౌరీశంకర్, వడ్డేపల్లి కృష్ణ, శంకరనారాయణ, దేవకీదేవి, రాజశ్రీ, తెన్నేటి సుధాదేవి, సుంకరపల్లి శైలజ పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న ఉత్తర మండల అదనపు డీసీపీ మధుసూదన్ రావు

గంజాయి ముఠా అరెస్టు

130 కిలోల గంజాయి స్వాధీనం

కంటోన్మెంట్, జనవరి 9: నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్, బోయిన్‌పల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకున్నారు. మంగళవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఉత్తర మండల అదనపు డీసీపీ మధుసూదన్ రావు విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాజమండ్రి నుంచి రెండు వాహనాల్లో గంజాయిని తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు నిఘా పెంచి, తనిఖీలు చేపట్టారు. బోయిన్‌పల్లిలోని డైమండ్ పాయింట్ హోటల్ సమీపంలో రెండు కార్లలో గంజాయి లభించింది. రాజస్థాన్‌కు చెందిన నిందితులు జీడిమెట్లలో నివాసముంటున్నారు. వీరిలో జైసింఘ్ భట్ (44), రూప్ చంద్(27), ప్రేమ్ కుమార్ పరిమార్ (35) కలిసి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారు. పట్టుబడిన నిందితుల నుంచి రూ.32 లక్షల విలువజేసే 130 కేజీల నిషేధిత గంజాయితో పాటు, రెండు కార్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ప్రధాన సూత్రదారులు, మధ్యవర్తులుగా ఉన్న మరో ముగ్గురు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని అదనపు డీసీపీ మధుసూదన్ రావు తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ రామలింగరాజు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్సైలు రాజు, నాగేంద్ర బాబు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తిగల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, బిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్రః ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రః శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313861

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319170

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-313174

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-314490

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: నర్మదా పుష్కరం: 29/04, 05/05; ముక్తినాథ్: 28/03, 25/04; కాశీ యాత్ర: 08/02, 13/03, 22/03; చార్‌ధామ్: 12/05, 23/05. సంప్రః 9908844377. NT-313867

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్రః 9949520296, 7981467036, 9700006699. NT-319227

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60000, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్రః 7799893899. NT-319177

PLOT FOR SALE

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567. NT-313196

★నాగోలుకు దగ్గర మల్లిపల్లిలో GHMC పర్మిషన్‌తో G.P. లేఅవుట్‌లో తక్కువ ధరలో గ॥ 18,000/-150, 200 గ॥ E/F, W/F ప్లాట్లు అమ్మకానికి కలవు. లోన్, స్పాట్ రిజి॥, క్లి॥ టైటిల్. 9848396898. NT-319182

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

FLAT FOR SALE

★న్యూ ఇయర్ ఆఫర్... E-Bike ఫ్రీ, 1&2 BHK Flats 2 లక్షలతో బుకింగ్ చేసేవారికి మాత్రమే. యాదాద్రి టెంపుల్ దగ్గర, కమర్షియల్, లగ్జరీ సూట్ రూమ్స్, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

TO-LET

★అబిడ్స్ విరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ పంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000. NT-319405

WANTED

★JB Infra Projects Looking for Mktg. Team Leaders (M/F), GM's, AGM's & Lady Telecallers. Pref: Retd., LIC. Salary + Inc. 8522063345. NT-319013

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్రః 9666554948. NT-313197

★హయత్ నగర్ మునగనూరు మా వెంచర్‌లో & సైనికపురి ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్‌లు, మార్కెటర్స్ మరియు లేడీస్ హాస్టల్లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. 9394443505, 9121606786 NT-313871

LOST

★I, Celestine John Dcruz R/o. GC Rangareddy CRPF Quarter A-3 CRPF School, Jawaharnagar, Hakeempet, Secunderabad – 78, T.S., have Lost my original Passport bearing No. L7095078 while travelling by bus during the Jawaharnagar, CRPF quarter. If anybody found please call 7674999122 NT-96150

★I, Shilpa Reddy Thumma D/o. Baltha Reddy Allam, R/o. Vill 16, Indu Aranya Haritha GSI Bandlaguda Nagole, Passport bearing No. L1276209 the original Passport which has been lost while travelling to Begumpet from Nagole any one found Call: 9885065593 NT-319184

CHANGE OF NAME

★నేను త్రివేది తీర్థ గజేంద్ర, S/o. గజేంద్ర కుమార్ త్రివేది నేను నా పేరు తీర్థ త్రివేది గా మార్చుకొనుచున్నాను. చిరునామా:- F.No. 103, సాయి బాలాజీ రెసిడెన్సీ, సైనిక్‌పురి జిల్లా మల్కాజిగిరి తెలంగాణ-500094. NT-44094

CHANGE OF NAME

★I, S.Gyaneshwar. 10-4-38/10. Have changed my Surname & father's name from SUNDRA GYANESHWAR S/o. S.Rajiah to SANDRA GYANESHWAR S/o. SANDRA RAJAIAH vide affidavit date 09/01/24 NT-319132

★I, Guduru Radhika(Old Name), R/o. H.No. 2-2-24/A/15/A, D.D. Colony, Bagh Amberpet, Hyderabad-500013, T.S., have changed my name as Sunivelly Radhika Reddy (New Name) W/o Sunivelly Srikanth Reddy NT-319231

★I, Boddu Sai Vijay S/o. Prabhakar R/o. 12-5-104/3/1, S.P Nagar, Moosapet, Hyderabad-500018 have changed my name and shall hereafter be known as VIJAYARAGHAVA PRABHAKAR S/o. Prabhakar for all purposes NT-9818

★I, Swapna W/o. Thandra Sreedhar Reddy, R/o. H.No. 16-2-835/A&B Flat No. 406, SBH colony, Saidabad, Hyd-500059 Have changed my name K.Swapna to Thandra Swapna Reddy for all record purpose NT-319460

★I, P SUDHAKAR SOLOMON RAJ, F/o. P.SHERLYN, R/o. 1-6-44/1/116, Road No .2, MUTHYAM REDDY NAGAR, KHANAJIGUDA, SECUNDERABAD Has changed my Daughter's name from P.SHERLYN TO PERUMALLA SANJANA vide affidavit dt.8/1/2024 NT-319233]

★I, Harika Chowdary Jonnalagadda, R/o. Villa No. 182, Lapoloma Villas, Mokla, Shankarpally, Ranga Reddy-501203, T.S, Changed my name as Harika Chowdary Balusu W/o. Tej Mohan Jonnalagadda NT-319324

★I, Dinesh Soni S/o. Late Raj Gopal Soni R/o. 3-2-308 & 309 Lilly 101, Quality gardenia Appartment, Hari Masjid, Chappal Bazar, Kachiguda, Himaythnagar, Hyderabad-500027, Telangana, I Have Change of my name as "Dinesh Kumar Soni S/o Late Raj Gopal Soni" NT-319460

★I, V. SYAMALA (existing name of spouse as per service Documents / Pension Certificate), spouse of VARANASI SUBBARAO (Name of Husband), currently residing at H.No. 29-158/1/27, RK Shyamala Enclave, New Vidyanagar Colony, Neredmet Old Ps, Hyderabad- 500056, have changed my name from V SYAMALA (Existing Name) to VARANASI SYAMALA KUMARI (proposed /Adopted /Corrected New Name) as per Affidavit dated 04.01.2024. NT-1537

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, E & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మైత్రీవనం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మేకప్ ఆర్టిస్టుగా

ఛాన్స్ ఇప్పిస్తానని..

మధురానగర్ పీఎస్‌లో బాధితురాలు ఫిర్యాదు

వెంగళరావునగర్, జనవరి 9: ఒక్క ఛాన్స్ దొరికితే బుల్లితెరపై అదృష్టం పరీక్షించుకోవాలనుకున్నది. బుల్లితెరలో సక్సెస్ అయ్యాక.. వెండితెరపై వెలిగిపోవాలనుకున్నది. ఆ యువతి అవసరాన్ని గ్రహించిన ఓ కామాంధుడు ఆమెను నమ్మించి వంచించాడు. తన సర్వస్వాన్ని పోగొట్టుకుని ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్‌కు చెందిన జొన్నలగడ్డ రాజా (29) ఓ టీవీ కామెడీ షోలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తుంటాడు. ఏపీ వినుకొండకు చెందిన యువతి (25) మేకప్ ఆర్టిస్టుగా పని చేస్తూ రహ్మత్‌నగర్‌లో ఉంటున్నది. ఏడాది కిందట హైదరాబాద్ నుంచి తన స్వగ్రామానికి ఆర్టీసీ బస్సులో బయలుదేరింది. అదే బస్సులో ప్రయాణిస్తున్న జూనియర్ ఆర్టిస్టు జొన్నలగడ్డ రాజా ఆ యువతిని పరిచయం చేసుకున్నాడు. ప్రముఖ తెలుగు టీవీ కామెడీ షోలో జూనియర్ ఆర్టిస్టునని.. తనకు బాగా పలుకుబడి ఉన్నదని.. టీవీ షో మేకప్ ఆర్టిస్ట్‌గా అవకాశం ఇప్పిస్తానంటూ ఆ యువతిని నమ్మించాడు. ఆమె ఫోన్ నంబర్ అడిగి తీసుకున్నాడు. బుల్లితెరపై ఛాన్స్ కావాలంటే తనకు రూ.50 వేలు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాడు. అతడి మాటలు నమ్మిన యువతి అతడు అడిగినంత డబ్బును విడతల వారీగా ఇచ్చింది. టీవీ షో మేకప్ ఆర్టిస్టుగా చేయాలంటే డెమో చూపాలని.. మేకప్ డెమో కోసమంటూ యూసుఫ్‌గూడలోని ఓయో లాడ్జికి రప్పించాడు. తలుపులు బిగించి బలవంతంగా లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం వివాహం చేసుకుంటానని నమ్మించి.. పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఇదిలా ఉండగా.. బాధితురాలికి బాను అనే మహిళ ఫోన్‌చేసి.. రాజు తన భర్త.. నువ్వు తన భర్తతో సంబంధం పెట్టుకున్నావంటూ నిలదీసింది. సికింద్రాబాద్‌లోని ఓ హోటల్‌కు పిలిపించుకుంది. అక్కడ రాజు, బాను కలిసి బాధితురాలిపై దాడి చేశారు. ఆమె ఫొటోలు, ఆధార్ కార్డు తీసుకుని విషయం బయటకు చెబితే చంపుతామని బెదిరించారు. జూనియర్ ఆర్టిస్టు జొన్నలగడ్డ రాజాపై బాధిత యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

జేబీతో సైబర్ సెక్యూరిటీ

సెంటర్ ఎంఓయూ

జూబ్లీహిల్స్, జనవరి 9 : మెయినాబాద్‌లో ఉన్న జేబీ ఎడ్యుకేషన్ సొసైటీతో సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ మేరకు జేబీఈఎస్ సెక్రటరీ జేబీ కృష్ణారావు, సైబర్ సెక్యూరిటీ సీఈఓ డాక్టర్ శ్రీరామ్ ఎంఓయూ పత్రాలను మార్చుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ దేశాల యూనివర్సిటీల సౌజన్యంతో సైబర్ భద్రత, డేటా సైన్స్, ఆన్‌లైన్ సర్టిఫికెట్ ప్రొఫెషనల్ కోర్సులు, కృత్రిమ మేధస్సు, విద్యారంగం, ఐటీ పరిశ్రమలపై పరిశోధనలు నిర్వహించనున్నారు.

చెప్పవదిలేసి.. దొరికిపోయాడు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9: ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్‌లోకి వారం క్రితం దూరి విద్యార్థినులను భయాందోళనకు గురిచేసి, తప్పించుకున్న వ్యక్తిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేవలం అక్కడ వదిలేసిన చెప్పు ఆధారంగా, సీసీ టీవీ పుటేజీని జల్లెడపట్టి నిందితుడిని పట్టుకోవడం విశేషం. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ పారుపల్లి ఆంజనేయులు, ఎస్సై కాశితో కలిసి ఏసీపీ సైదయ్య వివరాలను వెల్లడించారు. జంగ రాజు గతంలో ఓయూ హాస్టళ్లలో పనిచేసి మానివేసి, వీసీ లాడ్జి బస్తీలో నివాసముంటున్నాడు. అతడు చెడు అలవాట్లకు సైతం బానిసయ్యాడు. ఈ నెల ఒకటవ తేదీన అర్ధరాత్రి లేడీస్ హాస్టల్ గోడ ఎక్కి చూస్తున్న క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది రావడంతో హాస్టల్ లోపలికి దూకాడు. హాస్టల్‌లో విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించి, అక్కడి నుంచి పారిపోయాడు. హాస్టల్‌లో తమకు రక్షణ లేకుండా పోయిందని, దుండగులు గోడ దూకి వచ్చి, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు ఆందోళనకు దిగారు.

తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కేసును వారం తిరక్కుండానే ఛేదించారు. ఈ సందర్భంగా పోలీసులకు విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎవరా.. అమ్మాయి..?

ఫోరెన్సిక్ ల్యాబ్‌కు సెల్‌ఫోన్

మిస్టరీగానే మొయినాబాద్ యువతి హత్య

మొయినాబాద్, జనవరి 9 : బాకారంలో సమీపంలో సోమవారం దారుణ హత్యకు గురైన యువతి కేసు మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. పోలీసు అధికారులు మంగళవారం కూడా ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ కేసులో మృత దేహం వద్ద లభించిన సెల్‌ఫోన్ కీలక ఆధారంగా మారనున్నది. ఈ సెల్‌ఫోన్‌ను పోలీసులు ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. ఓ యువతి (25) ని ఎక్కడో హత్యచేసిన దుండగులు.. సోమవారం పట్టపగలు బాకారం సమీపంలోని రోడ్డుపక్కన మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ హత్యపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకునేందుకు అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నారు. ఫోన్‌లో లభించే సమాచారంతో కేసు దర్యాప్తును ముందుకు తీసుకెళ్లవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అదే విధంగా.. రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లకు సమాచారం ఇచ్చిన మొయినాబాద్ పోలీసులు.. ఎక్కడైనా యువతి మిస్సింగ్ కేసు నమోదైన విషయాన్ని తెలుసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. యువతి మృతదేహం వద్ద లభించిన సెల్‌ఫోన్‌లో సిమ్ కార్డు లేదని తెలిసింది. సెల్‌ఫోన్ ఆధారంగా కూడా కాల్ రికార్డును సేకరించే అవకాశం ఉందని, సీసీ కెమెరాలు పుటేజీ, సెల్‌ఫోన్ ఆధారంగా కేసు మిస్టరీని ఛేదిస్తామని పోలీసులు చెబుతున్నారు.



మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

రాచకొండ మహిళా భద్రత డీసీపీ ఉషా విశ్వనాథ్

సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ): మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ మహిళా భద్రత డీసీపీ ఉషా విశ్వనాథ్ హెచ్చరించారు. నెల రోజుల వ్యవధిలో 224 మంది ఆకతాయిలను పట్టుకున్నామని, వారికి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఆకతాయిలను పట్టుకునేందుకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, విద్యా కేంద్రాలు, మార్కెట్లు.. తదితర రద్దీ ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ డెకాయి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. బాలికలు, యువతులు, మహిళలను వేధించే పోకిరీల చేష్టలను రికార్డు చేస్తూ సాక్ష్యాధారాలతో న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నామన్నారు. మహిళలు ధైర్యంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని, మీ కోసమే మేమున్నామని డీసీపీ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టుబడ్డ పోకిరీలకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

బస్తీ దవాఖానలో దొంగలు పడ్డారు

దుండిగల్, జనవరి 9: బస్తీ దవాఖానలో దొంగలు పడ్డారు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. డీ.పోచంపల్లి 120 బస్తీలోని బస్తీ దవాఖాన సిబ్బంది గత నెల 23న ఉదయం విధులకు రాగా.. తాళాలు పగుల గొట్టి ఉన్నాయి. అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా బీపీ, ఆపరేటర్ (మిషన్), వేయింగ్ మిషన్‌తో పాటు సర్జికల్.. ఇతర వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా.. వారి సూచన మేరకు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — EC నగర్ చర్లపల్లి శాఖ (12491)
ప్లాట్ నం. 29, EC నగర్ దగ్గర, ఫేజ్-II, IDA చర్లపల్లి, హైదరాబాద్-500 051. ఫోన్ నం. 040-27260717

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజే